
కర్నూలు | నంద్యాల

వార్త





29 జూన్, 2024 శనివారం పేజీలు 4


# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా.. ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అదేశించారు. నగరంలోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆయన ఏపీఎస్పీ డిసిఎల్ అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా ఓల్డ్ సిటిలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని, షాట్ సర్క్యూట్ జరగకుండా చూడాలన్నారు. ప్రమాదకరంగా ఉన్నవిద్యుత్ స్థంబాలను మార్చాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మెయింటెన్స్ సరిగా ఉండాలని అదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో విద్యుత్ కోతలు ఉండడం వల్ల పేషెంట్ల ప్రాణాలకు ప్రమాదం తలెత్తుతుందన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ నిర్వహన సరిగా లేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆసుపత్రి అధికారులతో చర్చించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. వాటర్ వర్క్స్ వద్ద 33 కె వి సబ్‌స్టేషన్ ఏర్పాటుచేసేందుకు 10 సెంట్ల స్థలం అవసరం అవుతుందని ఇందుకోసం మున్సిపల్ అధికారులతో మాట్లాడతామన్నారు. అవసరమైతే విద్యుత్‌శాఖ మంత్రితో మాట్లాడి ఏర్పాటు చేసేందుకు ముందు కెళ్తామని టీజీ భరత్ తెలిపారు. ఈసమావేశంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ఉమాపతి, అధికారులు పాల్గొన్నారు.

# డబ్బుంటే.. డాక్టర్లను చేసేలా నీట్ పరీక్ష..!?

**- 2 శాతం ధనికులకు.. 48 శాతం సీట్లా..?**



**మనదేశంలో ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సులో అడ్మిషన్ల కోసం ఏటా కేంద్రం నిర్వహిస్తున్న నీట్ పరీక్ష తీవ్ర వివాదాస్పదంగా మారుతుంది. ఈఏడాది పేపర్ లీక్‌లతో నీట్ ప్రతిష్ట దెబ్బతింది. ర్యాంకులపై అనుమానాలు, అభ్యర్థులు వారి తల్లిదండ్రుల్లో అందోళన నింపాయి. చివరికి సుప్రీంకోర్టు కూడ జోక్యం చేసుకున్న పరిస్థితి మారకపోవడం విశేషం. నీట్ పరీక్ష ధనికులకు రిజర్వేషన్‌గా మారిపోయిందనేది కొంత మంది తల్లిదండ్రుల ఆరోపణ.**

**నంద్యాల విద్య, జూన్ 28, ప్రభాతవార్త:** దేశంలో నీట్ పరీక్షను ఈఏడాది 23,33,297 మంది పరీక్షకు హాజరయ్యారు. 704 కళాశాలల్లో 1,09,170 సీట్లు ఉన్నాయి. డీమ్డ్ యూనివర్శిటీ పరిధిలో 51 కళాశాలలు ఉండగా వాటిలో 10,250 సీట్లు ఉన్నాయి. ప్రైవేట్ కళాశాలలు 264 ఉంటే వాటిలో 42,515 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు 322 వుంటే వాటిలో 55,225 సీట్లు ఉన్నాయి. ఒక్కొక్క కళాశాలలో ఫీజులు ఒక్కోవిధంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సుకు ప్రభుత్వ కళాశాలల్లో సుమారుగా రూ.6.5 లక్షలు ఖర్చు అవుతుంది. అదే ప్రైవేట్ కళాశాలల్లో అయితే రూ.80 లక్షల నుండి కోటిన్నర రూపాయల వరకు ఖర్చు అవుతంది. ఇంత ఖర్చుచేసి సామాన్య మానవుడు చదివించడం సాధ్యమా అని ప్రశ్నిస్తున్నారు. విదేశాల్లో ఎంబిబిఎస్ చేయడానికి చాల మంది యువత వారి తల్లిదండ్రులు అసక్తి చూపడం విశేషం. ఆదేశాల్లో ఎంబిబిఎస్ చేసి తిరిగి భారత్‌కు వచ్చినా డాక్టర్లుగా పనిచేయాలంటే ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ పరీక్ష రాసి అర్హత సాధిస్తేనే మెడికల్ కౌన్సిలింగ్ గుర్తింపు ఇస్తుంది. ఈ ఏడాది నీట్ పరీక్ష రేపు ఉందనగా వాయిదా వేశారు. తిరిగి ఎప్పుడు ప్రకటిస్తారో లక్షల మంది విద్యార్థులు ఎదురుచుస్తున్నారు. విద్యార్థులు కోచింగ్ సెంటర్లకు లక్షలాది రూపాయలు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# రంఛన్(గా)..పింఛన్..!

- ఇకపై ఎన్‌టిఆర్ భరోసా పింఛన్‌గా మార్పు..
- పింఛన్ రూ.3వేల నుండి రూ.4వేలకు పెంపు..
- ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలతో కలిపి జూలైలో రూ.7వేలు చెల్లింపు..
- పింఛన్ల పంపిణీకి వాలంటీర్లను దూరం పెట్టిన ప్రభుత్వం..
- సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంపిణీ..
- 29వ తేదినే బ్యాంకుల నుండి నగదు విత్ డ్రా..



**"వయో వృద్దులు, వికలాంగులు పింఛన్ తీసుకునేందుకు రంఛన్‌గా సిద్దమయ్యారు..ర్రాష్టంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కార్యాచరణ మొదలు పెట్టింది..ఇందులో భాగంగానే జూలై నెల 1వ తేది నుంచి రూ.1000లు పెంచి రూ.4వేలు అందిస్తోంది..సామాజిక భధ్రత కింద ఇస్తున్న పింఛన్‌ను ఇకపై 'ఎన్‌టిఆర్ భరోసా పింఛన్'గామార్పు చేసి నెలనెల పింఛన్‌ను పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం సిద్దమయ్యింది..ర్రాష్టంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గతంలో ఇస్తున్న రూ.3వేల పింఛన్‌కు వెయ్యి రూపాయలను పెంచి జూలై నెల నుంచి రూ.4 వేలను ఎన్‌టిఆర్ భరోసా స్కీం కింద సోమవారం నుంచి పింఛన్ పంపిణీకి అధికారులు సమాయత్తమయ్యారు"..**

కోసిగి, జూన్ 28, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ మొత్తం ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలతో కలిపి జూలై 1వ తేదీన రూ. 7వేలు పింఛన్ అందించనున్నారు..వీరితో పాటుగా దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ. 3 వేల నుండి రూ.6 వేలకు పెంచారు..అదే విధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5వేల పింఛన్‌ను రూ.15 వేలకు,కిడ్నీ, లివర్, బైలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న పింఛన్ రూ. 5వేల నుంచిరూ.10వేలకు పెంచి జీవోను విడుదల చేసారు.. ఇందుకు సంబందించి రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్దిదారులకు గత ప్రభుత్వం రూ.2,700 కోట్లు ఖర్చు చేయగా, ఈ ప్రభుత్వంలో ఈ నెలలో సుమారు రూ.4400 కోట్లు రెట్టింపు మొత్తాన్ని పింఛన్‌లకు మంజూరు చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది..ముఖ్యంగా ఈ పింఛన్ పంపిణీకి వాలంటరీలను దూరంగా ఉంచింది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా లబ్దిదారులకు ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీకి విస్తృత ఏర్పాట్లు చేసారు..ముఖ్యంగాఈ పింఛన్ల పంపిణీకి ఎంపీడీవో, తహశీల్దార్, మండల వ్యవసాయాధికారి, గ్రామ సచివాలయాల సిబ్బందికి ఒక్కొక్క ఉద్యోగి 50 పింఛన్‌లు చెల్లించే విధంగా మ్యాపింగ్ చేసినట్లు తెలుస్తోంది.. జూలై 1వ తేది సోమవారం ఉదయం 6 గంటల నుండి పింఛన్‌దారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ ప్రక్రియను ప్రారంభించి ఒక్కొక్కరికి కేటాయించిన 50 పింఛన్లను అందించే విధంగా కార్యాచరణను రూపొందించారు..ఇక అనివార్య కారణాల వల్ల మిగిలిపోయిన పింఛన్‌లను మరుసటి రోజున తప్పనిసరిగా..

• వివరాలు 2లో

# వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరి...!

**: తనిఖీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు బాడీ కెమెరాలు ధరించాలి**

**- హైకోర్టు అదేశాలు జారీ**



**నంద్యాల విద్య, జూన్ 28, ప్రభాతవార్త:** హెల్మెంట్లు ధరించకపోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు వాహన దారులు ప్రాణాలు కోల్పోతుండటాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. హెల్మెంట్లు ధరించడం తప్పనిసరి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అదేశించింది. మోటార్ వాహన చట్టనిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. నిబంధనలను ఏమేరకు అమలు చేస్తున్నారో వివరిస్తు కౌంటర్ వేయాలని ప్రభుత్వాన్ని అదేశించింది. వాహనాల తనిఖీ అధికారులు ట్రాఫిక్ పోలీసులు బాడీ కెమెరాలను తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేసింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఉపేక్షించవద్దని తీవ్రంగా పరిగణించాలని తేల్చిచెప్పింది. హెల్మెంట్లు ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ న్యాయసేవాధికార సంస్థను అదేశించింది. మోటార్ వాహనాల చట్ట నిబంధనలను తెలియజేస్తు అత్యధిక సర్క్యులేషన్ ఉన్న ప్రాంతీయ, జాతీయ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ ధీరజ్ సింగ్ ఠాకుర్, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన ధర్మాసనం ఈమేరక ఉత్తర్వులు జారీచేసింది. కేంద్ర మోటారు వాహన సవరణ చట్టాన్నిఅమలు చేయకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని జరిమానాలు విధించకుండా ఊదారత చూపుతున్నారని పేర్కొంటూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. కోర్టులో జరిగిన విచారణలో న్యాయవాది యోగేష్ వాదనలు వినిపిస్తు హెల్మెంట్ ధరించని కారణంగా 3,042 మంది చనిపోయారన్నారు. హెల్మెంట్ లేకుండా ద్విచక్రవాహనాలను నడపడాన్ని రాష్ట్రంలో తాము గమనిస్తున్నామని ధర్మాసనం పేర్కొంది. ప్రజా ప్రయోజనం ఉన్న పిల్ దాఖలు చేశారంటూ న్యాయవాది తాండవ యోగేష్‌ను కోర్టు అభినందించింది.

# ఆకస్మికంగా ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**బేతంచెర్ల, జూన్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని 1 మరియు 3 ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి వెంకటరమణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వైద్యాధికారుల విధి నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను, ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల రికార్డులను, ఇతర రికార్డులను పరిశీలించారు. అనంతరం 20వ వార్డులోని సంజీవనగర్ నందు డెంగ్యూ కేసులను ఆయన పరిశీలించారు. అనంతరం నీటి నిల్వ ఉన్న నీటి తొట్టిలను పరిశీలించి వాటిలోని నీటిని పారబోయించడం జరిగింది. అలాగే నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి గచ్చులను వారానికి ఒకసారి శుభ్రం చేసి రెండు గంటలపాటు ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకోవాలని సూచించారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వినియోగించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆయనతోపాటు జిల్లా మలేరియా అధికారి మరియు సహాయ అధికారులతోపాటు వైద్యులు ప్రియంకా, తస్లీమా, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# కర్నూలు జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి

**- జిల్లా కలెక్టరు పి.రంజీత్ బాషా**

**కర్నూలు హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు, జిల్లాప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని జిల్లా కలెక్టరు పి రంజిత్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరు తన ఛాంబర్‌లో ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి కలెక్టరును ఆశీర్వదించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరు పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా కలెక్టరుగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా తన సొంత జిల్లా అని తన స్వస్థలం నందికోట్కూరు నియోజకవర్గం అని తన విద్యాభ్యాసం కొంత వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జరిగిందన్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రిందట ఉద్యోగ రీత్యా కర్నూలు జిల్లాను విడిచి వెళ్లడం జరిగిందని మరలా 20 సంవత్సరాలు తరువాత జిల్లా కలెక్టరుగా స్వంత జిల్లాకు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లాప్రజల సహకారంతో జిల్లా అభివృద్దికి మరింత కృషిచేస్తానన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకొని అమలుచేస్తానని జిల్లా ప్రజలందరికి మేలు చేకూరే విధంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరుపున తీసుకోవాల్సిన అన్నిరకాల చర్యలు తీసుకుంటామని కలెక్టరు స్పష్టం చేశారు. తదనంతరం నూతన కలెక్టరుకు జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య, అదోని సబ్‌కలెక్టరు నారాయణ్ శర్మ, డిఆర్వో మధుసూదన్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.



# టిడిపి రాష్ట్ర నూతన అధ్యక్షునికి అభినందనలు : పి తిక్కారెడ్డి

**కర్నూలు హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస్‌యాదవ్‌ను నియమించారు. ఈసందర్భంగా టిడిపి పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి మంగళగిరి నందు టిడిపి పార్టీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాస్‌యాదవ్‌కు అభినందనలు తెలియజేస్తు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయఅధినేత చంద్రబాబునాయుడు చిన్న వయసులో ఉన్న యువకుడు పల్లా శ్రీనివాసయాదవ్‌కు పార్టీ బాధ్యతలు అప్పగించడాన్ని హర్షిస్తు పార్టీనిపటిష్టంగా తయారుచేసి రాబోవు రోజుల్లో పార్టీ అధినేత సూచనల మేరకు పార్టీని విజయథాన నడిపిస్తారని ఆభగవంతుడు అన్నివిధాల తోడుగా ఉండి వారిని ఆశీర్వదించి ముందుకు నడిపించాలని పల్లా శ్రీనివాస్‌యాదవ్ రాజకీయాల్లో మరెన్నోశిఖరాలను అధిరోహించాలని కోరారు.

# కొండమనాయునిపల్లి గ్రామ అభివృద్ధికి కృషి : మంత్రి బీసీ

**అవుకు, జూన్ 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు మౌలిక సదుపాయాల పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డిని కొండమనాయునిపల్లి గ్రామ యువకులు శుక్రవారం బనగానపల్లె పట్టణంలో కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకుడు రాదోడ్ సీమ కృష్ణ, టిడిపి యువ నాయకుడు సుబ్బయ్య మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బీసీ జనార్థన్‌రెడ్డిని కలిసి గ్రామ సమస్యలు మరియు అభివృద్ధి గురించి చర్చించడం జరిగిందని వారు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్నిరకాలుగా తోడ్పాటు అందిస్తానని మంత్రి తెలియజేయడం జరిగిందని వారన్నారు. ఈకార్య క్రమంలో కొండ మనాయునిపల్లి టిడిపి నాయకులు శ్రీరాములు నాయక్, కోనెటీ చిన్న, చిన్న బాల సుంకన్న, పెనుగొండ నారాయణస్వామి, హరి, కోనేటి వెంకన్న, రమేష్, నాగేంద్రనాయక్‌లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన టిడిపి నాయకులు



**ఎమ్మిగనూరు. జూన్28ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని మునెప్ప నగర్, ఉప్పరవీది, ఎస్ఎంటీ కాలనీ తదితర కాలనీలలో నీటి కొరతకు ఉపశముగా బోర్లు వేశారు. కాలనీల వాసులు నీటి సమస్య తీవ్ర ఇబ్బందులును చూసి ఎమ్మెల్యే బోర్లు వేయించడం ద్వారా టిడిపి నాయకులు ఇంచార్జులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. 23వ వార్డు ఇంచార్జ్ టీడిపి నాయకులు ఎస్ మహబుబ్ భాషా మాట్లాడుతూ కాలనీలో నీటి కోరతతో చాలా దూరం నుండి త్రాగునీరు తెచ్చుకోవడం జరుగుతుందని ఎన్నో సార్లు అధికారులకి తెలిపిన పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని పోవడంతో వెంటనే మునిసిపల్ అధికారులుకు అదేశాల ఇవ్వడంతో కాలనీలో మునిసిపల్ కాంట్రాక్టర్ రాజేంద్ర ద్వారా బోరు వేయించారిని త్రాగునీటి సమస్య తీరడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. టీడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చర్లను గడ గడలాడించిన చిరుత ఎట్టకేలకు బంది

**: తిరుపతికి తరలించిన అటవీశాఖ**



**నంద్యాల, జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి**

శిరువెల్ల మండలంలోని పచ్చర్లను గడ గడలాడించి చిరుతను అటవీ శాఖ అదికారులు ఎట్టకేలకు బోనులో బందించారు. నల్లమల అటవీ ప్రాంతములో ఉన్న పచ్చర్ల అలాగే మహానంది ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేసి.. మహిళను మింగిన చిరుతను అటవీ అదికారులు ఎట్టకేలకు శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. గత నాల్గు రోజుల క్రితం పచ్చర్ల గ్రామంలో మాజీ ఉపసర్పంచు మెహరున్నీసా తలను మింగడముతో గ్రామస్తులు బిక్కు బిక్కుమంటు జీవించారు. చిరుతను పట్టుకోక పోతే ఊరు ఖాళీ చేసి వెళ్లుతామని రోడ్డు మీద దర్నా చేపట్టారు. దీనికి స్పందించి కలెక్టరు అటవీ అదికారులకు గట్టిగా అదేశాలు జారీ చేయడము జరిగింది. దీనితో ఎట్టలకేకలు చిరుతను అదికారులు బందించారు. అనంతరము డాక్టర్ల చేత పరిక్షలు జరిపించి తిరుపతి జూను తరలించారు.

# డ్రైనేజీ కాలువను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, జూన్ 28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఈద్గానగర్‌లో రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ మేరకు ఈద్గానగర్, ఆంజనేయస్వామి గుడి ఏరియా, కూరగాయల మార్కెట్‌లోని పలు కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని డ్రైనేజీ కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో పారిశుద్ధ్య సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పిజీ సెట్‌లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆణిముత్యాలు

**పత్తికొండ,జూన్ 28,ప్రభాతవార్త**

విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ 2024సంవత్సర కామన్ ఎంట్రన్స్ పరీక్షలో పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జె నందిని రాష్ట్రస్థాయిలో ఫిజిక్స్ విభాగంలో 4వ ర్యాంకు,డికె రాజేశ్వరి 47వ ర్యాంకు,మౌనిక 94వ ర్యాంకు,పి హసన్‌బి 103వ ర్యాంకు,శ్రీలత 425వ ర్యాంకు,కుసుమ 426వ ర్యాంకులతో మెరిశారన్నారు. కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు పేరు తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర స్థాయి పరీక్షలో ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించినందుకు,విద్యార్థులకు కోచింగ్ ఇచ్చిన ఫిజిక్స్ విభాగ ఇంచార్జ్ సాయి శశిధర్‌ని కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు. పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని వసతులతో కూడిన తరగతి గదులు ఉన్నాయని కళాశాలలో చేరే విద్యార్థులకు మంచి విద్యను భోదించేందుకు సీనియర్ అధ్యాపకులు ఉన్నారని తెలిపారు. 2024-25లో కళాశాలలో చేరేందుకు పట్టణ,గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యువేసి కోఆర్డినేటర్ డాక్టర్ ఉస్మాన్ అహ్మద్,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పవన్ కుమార్,ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రంఛన్(గా)..పింఛన్..

**(మొదటి పేజీ తరువాయి ) :** అందించాలని జిల్లా కలెక్టర్‌లు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం..పింఛన్‌ల పంపిణీ నేపథ్యంలో ఈ నెల 29వ తేది అంటే శనివారమే బ్యాంకుల నుండి అవసరాల మేరకు నగదును విత్‌డ్రా చేసుకుని పోలీసుల సహకారంతో భద్రపరుచుకోవాలని సూచించారు.. పింఛన్ల పంపిణీలో నగదు మొత్తం ఎక్కువగా ఉన్నందున భద్రతాపరంగా పోలీసులు సహకారం అందించాలని జిల్లా ఎస్పీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.. అంతేకాక బ్యాంకర్లు కూడా 29వ తేదీ శనివారం ఉదయానికే నగదును సిద్ధం చేసుకోవాలని బ్యాంకులకు ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం..
ఎన్నికల సమయంలో అనేక ప్రాంతాల్లో పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. ఈ పరిస్థితిలన్నీటిని అంచనావేసుకున్న కూటమి ప్రభుత్వం వాలంటర్ వ్యవస్థపై తీవ్రమైన వ్యతిరేకతకు వచ్చింది.. వాలంటీర్లు లేకపోయినప్పటికీ గ్రామవార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా సామాజిక భద్రత పింఛన్‌లు ఇంటింటికి తిరిగి పంపిణీ చేసేలా నిరూపించి చూపించాలనేదేకూటమి ప్రభుత్వ పంతంగా కనిపిస్తోంది..ఏదీ ఏమైనప్పటికీ ప్రభుత్వం పంతానికి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండాసామరస్యంగా సామాజిక భద్రతా పింఛన్లను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని వృద్ధులు, పింఛన్‌దారులుప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు..

## టిడ్కో గృహాలను సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**



**ఆదోని,జూన్ 28,ప్రభాతవార్త :** ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశ్యంతోనే గత తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో గృహాలను వేల కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరిగిందని ఈ గృహాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం టిడ్కో గృహాలను ఎమ్మెల్యే పార్థసారథి,జనసేన ఇంచార్జ్ మల్లప్పలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ వసతులు సరిగా లేవని ప్రజలు వచ్చేందుకు మక్కువ చూపడం లేదని ఇక్కడ నివసించేందుకు ప్రజలు వస్తే వారికి అన్ని వసతులను నేను ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి వారానికి ఒకసారి ఇక్కడ సందర్శిస్తానని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోకపోతే గృహాలు పాడైపోతాయని అవి పాడైపోతే ప్రజాధనం వృధా అయినట్లేనని అందుకోసం ప్రజలు వారికి ఇచ్చిన గృహాలలో నివసించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జూలై 1న జరిగే పెన్షన్ల పంపిణీలో ప్రతి నాయకుడు పాల్గొనాలి

**దేవనకొండ,జూన్ 28,ప్రభాతవార్త :** జూలై 1వ తేదీన జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి టిడిపి నాయకుడు పాల్గొనాలని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ తెలిపారు. గ్రామీణ,మండల,టౌన్ పార్టీ అధ్యక్షులు,క్లస్టర్లు, యూనిట్,బూత్ సెక్షన్ ఇంచార్జ్‌లు ఇతర పదవుల్లో ఉన్న టిడిపి నాయకులు ఆయా సచివాలయం పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ రోజు నాయకులందరు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపైనే దృష్టి పెట్టాలన్నారు.




## నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**ఆదోని,జూన్ 28,ప్రభాతవార్త :** నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర కౌన్సిలర్ వీరచంద్ర యాదవ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఆర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో పట్టణ అసోసియేట్ అధ్యక్షుడు సి వీరేష్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్‌సి ఉపాధ్యాయులు నియామకాల్లో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో డిఎస్‌సి విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోస్టులు మంజూరు చేయాలన్నారు. నిబంధనల మేరకు ఏమైన ఉపాధ్యాయులు సర్దుబాటు చేయాలన్నారు. గతంలో ఉద్యోగ,ఉపాధ్యాయులకు పిఆర్‌సి విషయంలో చాలా అన్యాయం జరిగిందని దానిని రానున్న పిఆర్‌సిలో సవరించి న్యాయం చేయాలన్నారు. పిఆర్‌సిని ప్రకటించేలోగ ఐఆర్‌ను 30శాతం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు,రాష్ట్ర అదనపు కార్యదర్శి నాగరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు,నాయకులు శ్రీనివాసులు,జంబులయ్య,అబీదాబేగం,అహ్మద్ హుస్సేన్,శ్రీరాములు,జయరాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడిని సన్మానించిన అంగన్‌వాడిలు

**చాగలమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అనస్సర్‌బాషాను అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలను ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరామన్నారు. అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయాంలో 42రోజులపాటు దీక్షలు చేపట్టినా సమస్యలను పరిష్కరించలేదని ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరారు. తమ సమస్యలను ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అన్సర్ బాషా మాట్లాడుతూ తప్పకుండా అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకురాళ్లు వహీదా, హసీనా, సుజాత, ఇందుమతి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేస్తున్న ఈఓపీఆర్‌డీకి సన్మానం

**గడివేముల, జూన్28, ప్రభాతవార్త;** గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏడేళ్లుగా విధులు నిర్వహిస్తూ ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషాను శుక్రవారంనాడు గడివేముల మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి విస్తరణాధికారిగా కాలిక్‌బాషా చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతిఒక్క ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని చెప్పారు. కాలిక్‌బాషా శేషజీవితం బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రబుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహిళలకు చిరుధాన్యాల విలువధారిత ఉత్పత్తుల తయారీ శిక్షణ కార్యక్రమం



**బనగానపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని గుత్తి రోడ్డులో గల యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం నందు బిఏఐఎఫ్ టాటా పవర్ ప్రాజెక్టు వారి సంయుక్త ఆధ్వర్యంలో వేములపాడు, గోకులదిన్నె గ్రామ పొదుపు మహిళలకు మూడు రోజులపాటు 26వ తేది నుండి 28వ తేది వరకు చిరు ధాన్యాలతో విలువధారిత ఉత్పత్తుల తయారీ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌చార్జ్ రమణయ్య, సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సురేష్ కుమార్, శాస్త్రవేత్తలు రవిగౌడ్, లక్ష్మిప్రియ, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ వివిధ చిరుధాన్యాలైనా కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలతో స్వీట్స్, స్నాక్స్, మధ్యాహ్న భోజన పదార్థాలు, వివిధ ఆకుకూరలు ఉపయోగించి చిరుధాన్యాల వంటలు వాటి ప్రాముఖ్యత, పౌష్టికాహార లోప నివారణకు మరియు స్వయం ఉపాధి కార్యక్రమంగా మలుచుకుని ఆదాయ వనరులు పెంచుకుని వాటితోపాటు జీవన ప్రమాణాలు పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ మహిళలు ఈ కార్యక్రమం ద్వారా ఆదాయంతోపాటు ఆరోగ్యం పై దృష్టిసారించి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ బిఏఐఎఫ్ ఆర్గనైజేషన్, ఆయా గ్రామాల పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయితీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**బనగానపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణం నందు బనగానపల్లె గ్రామ పంచాయితీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.బాబు సాహెబ్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు పంచాయితీ ఈవో హరిప్రసాద్ శుక్రవారం తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబు సాహెబ్ పదవి కాలం ఈనెల 30వ తేదితో ముగియనుండడంతో నేడు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవో కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చాగలమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆళ్లగడ్డ సబ్ యూనిట్ మలేరియా నివారణ అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని శెట్టివీడు గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో ఆయన గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మురికి నీరు నిల్వ ఉన్నచోట అబేట్ పిచికారి చేయించారు. అలాగే డెంగ్యూ కేసు నమోదైన ఇంటి పరిసరాల్లో పైర్థ్రామ్ పిచికారి చేయించి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఎవరికైనా జ్వరాలు ఉన్నాయోమనని ఆరా తీశారు. ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో దోమతెరలను వాడాలన్నారు. అనంతరం కరప త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీ వాణి, ఏఎన్ఎం నిర్మల, ఆశా కార్యకర్త రేష్మా తదితరులు పాల్గొన్నారు.

## కోరుమాన్‌పల్లి గుండెపోటుతో మరణించిన తలారి మునెమ్మ

**కొలిమిగుండ్ల, జూన్ 28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్లమండల పరిధిలోని కోరుమాన్‌పల్లె గ్రామంలో శుక్రవారం తలారి అంకాల్ భార్య తలారి మునెమ్మ (54) గుండెపోటుతో మృతిచెందారు. వివరాల్లోకి వెళ్లితే ఈమె కోరుమాన్‌పల్లిలో వ్యవసాయ కూలీపనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అనుకోకుండా గుండెపోటుతో మరణించడం ద్వారా కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈమెకు ఇద్దరు కుమారులు, భర్త ఉన్నారు.



## వేలంపాటలు..

**పత్తికొండ,జూన్ 28,ప్రభాతవార్త :** పట్టణంలో దినపు కూరగాయల మార్కెట్,వారపు సంత,జంతు వధశాలలకు సంబంధించి అధికారులు వేలంపాటలు నిర్వహించారు. దినపు కూరగాయల మార్కెట్‌ను ఆరోగ్యమ్మ రూ.4,10,000లకు,వారపు సంత చుంచు రాజశేఖర్ రూ.91,000లకు,జంతు వధశాలను సోమశేఖర్ రూ.16,000లకు పాటపాడి దక్కించుకున్నట్లు అధికారులు తెలిపారు.

## సీజినల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నందికొట్కూరు,జూన్ 28,ప్రభాతవార్త:** వాతావరణ మార్పుతో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కార్యాయంలో విలేకర్లతో మాట్లాడుతు ప్రధానంగా ఇళ్ళ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, ఇళ్ళ వద్ద మురికి నీరు నిల్వ ఉంటే దోమలు ప్రభలే అవకాశం ఉంటుందని కావున చెత్తాత చెదారం లేకుండా చూచుకోవాలని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపాల్టి వారు నిర్ణయించిన ప్రదేశంలో మాత్రమే చెత్తను వేయాలని ఆయన సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ నీటి వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**నందికొట్కూరు,జూన్ 28,ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కౌలు రైతులందరికి గుర్తింపు కార్డులు ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.వేంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసిల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు, అనంతరం ఆయన మాట్లాడుతు నిరుపేదలు ఉపాధి కోసం భూయర్జమానుల దగ్గర నుండి కౌలు తీసుకొని పంటలు పండిస్తూన్నారని, గుర్తింపు కార్డుల లేక పోవడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చి కౌలు ట్టాన్ని రద్దు చేసి 2011 రైతుల చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వడం వలన కౌలు రైతుకు రాయితీలు వర్తిస్తాయని ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి శాస్త్రీయమైన ఆధారాలతో వాస్తవ సాగుదారులకు కేటాయించిన రాయితీలు పూర్తిగా చేరితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామన్న, నాగరాజు, పెద్ద నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునందించాలి

**- మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రాచోటి రామయ్య, రాచోటి సుబ్బయ్య**

**- బ్యాంకులో యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు**




**ఆదోనిలీగల్, జూన్28, ప్రభాతవార్త :** రుణాలను తీసుకున్న వారు సకాలంలో రుణాలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునందించాలని మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంకు ఫౌండర్, చైర్మన్ రాచోటి రామయ్య, రాచోటి సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక బ్యాంకులో యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకులో 15,498 మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. బ్యాంకు యొక్క నికర లాభం రూ.2,03,86,599 వచ్చిందని ఆడిటర్లు నిర్ధారించారన్నారు. బ్యాంకు డివిడెంట్ ఈ యేడాది 8.5గా ఇవ్వడం జరుగుతుందన్నారు. నేటికీ బ్యాంకు డిపాజిట్లు రూ.266 కోట్లు ఉన్నాయన్నారు. ఖాతాదారులకు రూ.173 కోట్లు అప్పు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఖాతాదారులకు ఆకర్షణీయమైన రుణాలను అందిస్తూ ఆర్థికంగా ఖాతాదారులు ఎదిగేందుకు బ్యాంకు కృషి చేస్తుందన్నారు. బ్యాంకు అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ గట్టు మురళీకుమార్, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మెంబర్లు హుసేన్‌అహ్మద్, ఆంజనేయులు, ఆర్ఎంజీ రెడ్డి, ఎన్‌విఎస్ గుప్త, డైరెక్టర్‌లు, ఎలిజిబుల్ మెంబర్లు పాల్గొన్నారు.



## మనిషికి క్రమశిక్షణ,పట్టుదల,ఏకాగ్రత ఉంటే సాధించలేనిది ఏమీ లేదు..!

**- ట్రైనీ ఐఆర్ఎస్ సమీర్‌రాజా**



**ఆదోని,జూన్ 28,ప్రభాతవార్త :** మనిషికి క్రమశిక్షణ,పట్టుదల,ఏకాగ్రత ఉంటే సాధించలేనిది ఏమీ లేదని ట్రైనీ ఐఆర్ఎస్ సమీర్‌రాజా అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో గ్రూప్ సర్వీస్ పరీక్షలపై వృక్షశాస్త్రం విభాగం ఆద్వర్యంలో ప్రిన్సిపల్ మురళీమోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ట్రైనీ ఐఆర్ఎస్ సమీర్ రాజా ముఖ్యఅతిథిగా హాజరై పోటీ పరీక్షలకు కావాల్సిన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తుపై ఒక ప్రణాళిక ఉండాలని తదనుగుణంగా విద్యార్థులు తమ జీవితాలను మార్చుకుని కన్నవారి కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో అధ్యాపకులు అయ్యప్ప,బాలస్వామి,ఇందిరా,హనుమంతప్ప,యుగంధర్‌రెడ్డి,రంగనాథం,నళిని,మధు,లక్ష్మణ్,ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాదిలో.. రైతులు ఉపయోగపడే విదంగ నాణ్యతగా చేయండి





**నంద్యాల, జూన్ 28,ప్రభాతవార్తప్రతినిధి :** మహాత్మ గాందీజాతాయ ఉపాది పనులను కూలీకు ఉపాది చూపించడముతో పాటు కాల్వలో చేస్తే పనులు నాణ్యతతో రైతులకు ఉపయోగపడే విదంగా చేయాలని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు అదేవించారు. పాణ్యం మండలంలోని కౌలూరు గ్రామంలో మహాత్మగాందీజీ జాతీయ ఉపాది పథకములో బాగంగా కెసిలో చేస్తున్న పూడిక తీత పనులను ,అలాగే అక్కడే ఉన్న అంగన్‌వాడీ సెంటరు జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు అకస్మికంగా తనికీ చేపట్టారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ కౌలూరు గ్రామంలో మేజరుగా కెనాలల్లో ఉపాది హామీ పథకము కింద చేపట్టిన పూడికతీత పనులు నాణ్యతగా ఉండాలని అదేశించారు. గ్రామంలో 71మంది కూలీలు పూడికతీత పనుల్లో పాల్గొనా న్నరని డ్వామా పిడి రామచంద్రారెడ్డి కలెక్టరుకు నివేదించారు. అలాగే గ్రామంలో 245 మందికి జాబ్ కార్డులు ఉండగా 234 మందికి పనులు కల్పించామన్నారు. గత మూడు నెలలుగా కూలీల సరాసరి రేటు 260 రూపాయలు ఉండగా ప్రస్తుత మాసం నందు రూ 280 రూపాయలు కూలీలతో పనులు చేయడము జరుగుతుందని కలెక్టరు వివరించారు. ఎస్సి కుటుంబాల్లో 128 మందికి జాబ్ కార్డులు ఉండగా 106 కుటుంబాలకు పనులు కల్పించామని మేజరు కెనాలలో 3.34 లక్షల నిదులతో ప్రారంబించిన పూడికతీత పనులు జూన్ రెండవ వారంలో నుంచి పనులు చేస్తున్నట్లు కలెక్టరుకు తెలిపారు. సంబందితపనునలు కలెక్టరు పర్యవేక్షిస్తూ నాణ్యంగా రైతులకు ఉపయోపడేలా పనులు చేయాలని సూచించారు. కూలీల సరాపరి రేటు పెరిగేలా పనులు చేయించాలని సిబ్బందిని అదేశించారు. ఈకార్యక్రమంలో డ్వామా పిడి రామచంద్రారెడ్డి, ఎపిడి బాలాజీనాయక్ యంపిడిఓ బాగ్యలక్ష్మి, ఎపివో విజయరాని, ఇతరసిబ్బంది కలెక్టరు వెంట ఉన్నారు. అనంతరము కౌలరు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టరు అకస్మికంగా పర్యవేక్షించారు. కేంద్రములోని హాజరు అయిన విద్యార్థులు హాజరు పట్టిని ఇతర రిజిష్టర్లను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలు గర్బిణీ స్త్రీలు బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారము పోషకామారము పదారాథలను క్రమం తప్పకుండా ఇవ్వాలని సిబ్బందిని అదేశించారు. సంపూర్ణపోషణ అబియాన్ పథకము కింద గర్బిణీ స్త్రీలకు పోషక అహార కిట్లు ఫోలిక్ అసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయాలన్నారు. స్త్రీసంక్షేమ శాఖ పిడి నిర్మల నంద్యాల సిడిపిఎ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరించాలి



**ఎమ్మిగనూరు,జూన్28ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మునిసిపల్ సర్వసాదారణ సమావేశ కార్యక్రమాని శుక్రవారం చైర్మన రఘు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సిఎం నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డిలకు అభినంధనలను కౌన్సిల్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా టిడిపి కౌన్సిలర్లు వైసీపి కౌన్సిలర్లుకు స్వీట్లు ఇచ్చారు. అదేవిధంగా కౌన్సిలో ఏర్పటు చేసిన 29 అజెండా అంశాలను అమోదం కౌన్సిలర్లు కోరగా వాటిని చైర్మన్ అమోదం తెలిపారు. ఈసందర్బంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాబోయే రోజులల్లో టిడిపి ప్రభుత్వం ఎమ్మిగనూరు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్య విషయంగా ఏమిటింటే జరగబోయే కౌన్సిల్ సమావేశంలోపు వైసీపి కౌన్సిలర్లు టిడిపి పార్టీలో చేరుతున్నట్లు సమాచారం . ఈకార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గోన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండాలి - ఏడీఏ



**చాగలమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:** రైతుభరోసా కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి కోరారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని 3వ ఆర్బీకే కేంద్రంలో ఆయన సిబ్బందితో వ్యవసాయ శాఖ కార్యక్రమాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు రైతుభరోసా కేంద్ర సిబ్బంది అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ పంటకు కావాల్సిన ఎరువులు, కలుపు, పురుగు మందుల యాజమాన్యం పై అవగాహన కల్పించాలన్నారు. రైతుల నుండి వివరాలు సేకరించి వారికి అవసరమైన మందులను, ఎరువులను ఆర్బీకేలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. పీఎం కిసాన్ లబ్దిదారుల్లో ఐదు శాతం వెరిఫికేషన్ ఈనెల 29వ తేదిలోపు పూర్తి చేయాలని లేనిచో వారు అనర్హులవుతారన్న విషయం సంబంధిత రైతులకు తెలిపి వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. ఆర్బీకే సిబ్బంది రైతులను సంప్రదించి భూసార పరీక్షలకు మట్టి నమునాలను సేకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏవో రంగనేతాజీ, ఆళ్లగడ్డ టెక్నికల్ ఏవో నాగేంద్ర ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నందికోట్కూరు బిజెపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః** భారతీయ జనతాపార్టీ అదేశాల మేరకు నంద్యాల జిల్లా నందికోట్కూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా పార్లమెంటు కో-ఆర్డినేటర్ అభిరుచి మధు అధ్యక్షత సమావేశం నిర్వహించారు. నందికోట్కూరు నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల అధ్యక్షులను ఆ మండలాల కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నందికోట్కూరు పట్టణం శ్రీకాంత్‌యాదవ్, రూరల్ బి గోపాల్ యాదవ్, పగిడ్యాల మండలం శ్రీదర్‌యాదవ్, మిడుతూరు మండలం ఎం గోపాల్, జూపాడు బి సంజీవరెడ్డి మండల అధ్యక్షులను జిల్లా కో-ఆర్డినేటర్ అభిరుచి మధు అధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.కార్య క్రమానికి భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్‌రెడ్డి, మల్లెల కృష్ణారెడ్డి, అల్వాల బాలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి లింగన్న,రాజారెడ్డి, జిల్లాకార్యదర్శి గూడూరు రవి, రామచంద్రుడు, శివకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రమల బాలముని, కాసేటి చంద్ర, వంటల రమేష్, ఉపేంద్రనాద్‌రెడ్డి, యువ మోర్చా వెంకటేష్, మద్దిలేటి, నందికోట్కూరు శివారెడ్డి, బిజెపి నాయకులు, కార్యర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూలై 4న జిందాల్ బాలాజీ దేవాలయ బ్రహ్మోత్సవం

**గడివేముల, జూన్28, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపాన గల జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో నిర్మింపబడిన బాలాజీ ఆలయంలో జూలై 4వ తేదీన వెంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవం నిర్వహిస్తున్నట్లు జిందాల్ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 4వ తేదీన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటలకు పూర్ణహ కలశస్థాన, అగ్ని ప్రతిష్ట, సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే ఉదయం 11 గంటలకు అభిషేకం, అలంకార నివేదిన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం ఉంటుందని, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వామివారి శాంతి కళ్యాణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపారు. భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రుద్రవరంలో పారిశుద్ధ్య పనులు



**పాములపాడు, జూన్ 28, ప్రభాతవార్తః** మండలంలోని రుద్రవరం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ రామస్వామి అధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామపురవీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి మురికికాల్వలను శుభ్రపరిచారు. అలాగే మురికినీరు ఉన్నచోట వేస్ట్‌అయిల్ చల్లించారు. గ్రామంలోని తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేశారు. గ్రామంలో సీజనల్‌వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యల్లోభాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ రామస్వామి వివరించారు. పంచాయితీకార్యదర్శి జిలాని బాష, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి..!

:- తెదేపా సీనియర్ నాయకుడు గోవిందుగౌడ్,ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతి



**హొళగుంద,జూన్ 28,ప్రభాతవార్త :** ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని తెదేపా సీనియర్ నాయకుడు గోవిందుగౌడ్,ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతిలు అన్నారు. శుక్రవారం హొళగుందలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించుకున్నారని ఆక్రమించుకున్న భూములను తిరిగి ప్రభుత్వానికే ఇవ్వాలన్నారు. లేనియడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు :-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలో భాగంగా అవ్వ,తాత,అక్క,చెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెదేపా సీనియర్ నాయకుడు గోవిందుగౌడ్,ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పంపాపతిలు అన్నారు. వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు మండలంలోని పెన్షన్ దారులకు ఇబ్బంది లేకుండ రాబోయే జూలై 1వ తేదీన సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడి కార్యకర్తల ద్వారా లబ్దిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. గతంలో రూ.200లు ఉన్న పెన్షన్‌ను రూ.1000లు మరల రూ.1000ల నుండి 2వేలకు పెంచారని ఇప్పుడు రూ.4వేల పెన్షన్ ఇస్తున్న ఘనత సిఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుండి అదనంగా రూ.1000లు,జూలై నెల రూ.4వేలు మొత్తం రూ.7వేలు జూలై 1వ తేదీన పెన్షన్ దారులకు అందచేయనున్నట్లు తెలిపారు. రాబోయే రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. కావున తమ పరిధిలో ఉన్న తెదేపా కార్యకర్తలు అందరు కలిసికట్టుగా పనిచేసి ఎవరికైనా పెన్షన్ అందకపోతే సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గాలి వీరభద్రగౌడ్, మురళీ,కాడసిద్దప్ప, జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు మెంబర్ జాకీర్,దిద్ది వెంకటేష్,డిఎస్ భాష,అబ్దుల్ సుభాన్,అంజినేయులు, తిప్పన్న,యువ నాయకుడు మోయిన్,భాస్కర్, పీర్‌సాబ్,తిక్కస్వామి,మంజు,మల్లికార్జున,లక్ష్మన్న, వలిభాష తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్‌లో రోడ్లు ఏర్పాటు చేయండి



**ఆదోని రూరల్,జూన్ 28,ప్రభాతవార్త :** పట్టణానికి ఆనుకుని ఉన్న మజారా పంచాయతీ అయిన మండగిరిలోని భరత్ నగర్‌లో రోడ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. పట్టణానికి పక్కనే ఉన్న మజార గ్రామమైన మండగిరిలోని భరత్‌నగర్‌ను అధికారులు పట్టించుకోకపోతే ఇక మారుమూలనున్న గ్రామాల సంగతి ఎలా ఉంటుందో ఇట్టే అర్థమవుతుందన్నారు. వర్షాకాలం కావడంతో వర్షాలు పడితే రోడ్లపై నీరు ఆగి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు కింద పడి గాయాలపాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసిరోడ్లు,వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ విద్యాశాఖ అధికారులపై గవర్నర్‌కు ఫిర్యాదు



**నంద్యాల విద్య, జూన్ 28, ప్రభాతవార్తః** కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి నాలుగు జిల్లాల విద్యాశాఖాధికారులపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. నాలుగు జిల్లాల విద్యాశాఖాధికారి ఉన్నతాధికారులతో విద్యాశాఖాధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. నాలుగు జిల్లాల్లోని విద్యాశాఖాధికారులు గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే అటెండర్‌కు,వ్యాన్ డ్రైవర్‌కు, స్వీపర్లకు కూడ ఉపాధ్యాయుల పేరుతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యాశాఖాధికారులు ఓటు హక్కు కల్పించడం విశేషమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖాధికారులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నంద్యాల జిల్లాలోని ఓ ఉన్నతాధికారి సార్వత్రి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో కూడ లక్షల రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలపై కూడ ఫిర్యాదులు అందాయని వాటిపై విచారణ చేయాలని కోరామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రస్తుతం ఉన్న విద్యాశాఖాధికారులు మంత్రుల చుట్టు, ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షణలు చేస్తు తమ పదవులను నిలుపుకునేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు నాలుగు జిల్లాల విద్యాశాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని ఇదివరకే కోరినట్లు ఆయన పేర్కొన్నారు. గవర్నర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగు ఉమ్మడి జిల్లాల అధికారుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

## డ్రై డే పాటిస్తే వ్యాధులు దూరం -కమిషనర్ భార్గవ్ తేజ



**కర్నూలు మున్సిపల్, జూన్ 28, ప్రభాతవార్తః** ప్రతి శుక్రవారం ప్రజలు డ్రై డే పాటిస్తే సీజనల్ వ్యాధులు దూరం అవుతాయని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంపై శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సెక్రెటరీలు, ఆరోగ్య సహాయకులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర వ్యాప్తంగా తమ సిబ్బంది ఇంటింటికి తిరిగి పాత టైర్లు, బాటిళ్లు, బొండాలు, ఎయిర్ కూలర్లు, డబ్బాలు, పూల కుండీలు వంటి వాటిల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారని, వాటి వల్ల లార్వలు పెరిగి దోమలు ప్రభలుతాయనే విషయాన్ని ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించారు. అపరిశుభ్రమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, యాంటి లార్వ పోడియం హైపో క్లోరైట్ క్రిమి సంహరకాలను స్ప్రే చేసినట్లు కమిషనరు పేర్కొన్నారు. ప్రజలు కూడ స్వచ్ఛందంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్ల లేకుండా చూసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు స్వీయజాగ్రత్తలు తీసుకోవాలని కమిషనరు విజ్ఞప్తి చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం



**దేవనకొండ,జూన్ 28,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే తమ ఆరోగ్యం పదిలమని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా అన్నారు. శుక్రవారం మండలంలోని వరిముక్కల గ్రామంలో డ్రైడే ఫ్రైడేను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తాగునీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగాలని ప్రజలకు తెలియజేశారు. దోమలు వ్యాప్తి చెందకుండ ఇంటి పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలు ఉంచుకోకూడదని సూచించారు. సిహెచ్‌ఓ భాగ్యలక్ష్మి,సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్‌ఎంలు,ఆశాలు,ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## లంబాడీలు మాట్లాడే గోర్ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలి

:- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్



**కర్నూలు రూరల్,జూన్ 28,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీలు మాట్లాడే గోర్ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్ అన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ నందు లంబాడీ హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా కైలాష్ నాయక్ మాట్లాడుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి 27 వసంతాలు పూర్తి చేసుకుని 28వ వసంతంలోకి అడిగిడుతున్న సందర్బంగా జూలై 1వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జాతీయ గోర్ బంజారా సమ్మేళనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతదేశంలోని లంబాడీ కులస్తులు అందరు హాజరవుతారన్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి పోరాటాల వలనే నేడు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తండాలను ఎస్‌టి రిజర్వుడు గ్రామ పంచాయతీలుగా గుర్తించారని తెలిపారు. అలాగే మా తాండాలో మారాజ్యం మేము ఎంతోమంది మాకు అంత వాటా అనే నినాదంతో 1997 జూలై 1వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి నేటికీ 27సంవత్సరాలు నిండి 28వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా దేశవ్యాప్తంగా ఉన్న బంజారా జాతి ప్రజా ప్రతినిధులతో సమావేశం ఉంటుందని కావున జిల్లాలోని లంబాడీ మేధావులు,పెద్దలు, విద్యార్థులు కదలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు నేనావత్ రామ్ నాయక్, విద్యార్థి సంఘం నాయకులు రామాంజనేయ,జయరాం నాయక్,వెంకటస్వామి నాయక్,అనితాభాయ్, బానావత్ రంగస్వామి నాయక్,శ్రీను నాయక్,లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇస్లామిక్ చదువుతో పాటు ఆధునిక విద్యను నేర్చుకోవాలి

- న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధిః** విద్యార్థులు ఇస్లామిక్ చదువుతో పాటు ఆధునిక విద్యను నేర్చుకోవాలని, మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడతాయని న్యాయ,మైనార్టీ సంక్షేమ వాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. హైదరాబాద్ మొఘల్‌పురాలో వున్న జామియా తుల్ మోమినాత్ అరబిక్ ఉమెన్స్ యూనివర్శిటిని మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జామియా తుల్ మోమినాత్ అరబిక్ మహిళా విశ్వవిద్యాలయంలో ఫెసిలెటెడ్ మరియు డెలివరీ లెక్షరర్‌ను సందర్శించి విద్యార్థులకు ఇస్లామిక్ చదువుతో పాటు ఆధునిక విద్యను నేర్చుకోవాలన్నారు. గతంలో నేను ఎన్నోపర్యాయలు మంత్రిగా పనిచేసే మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేయడం జరిగిందన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రముఖులు మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సత్కరించారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్ సయ్యద్ షా నూరుల్ హక్ క్వాద్రీ, సీనియర్ జర్నలిస్టు ఎంఎ మజీద్, డైరెక్టరు మరియు వ్యవస్థాపకుడు జామియా తుల్ మెమినాత్ అరబిక్ మహిళా విశ్వవిద్యాలయం మౌలాన ముఫ్తీ డా.హాఫీజ్ మహమ్ముద్, మస్తాన్ అలీ క్వాద్రీ, ఖతీబ్ ఓ ఇమామ్ మసీద్ ఇ హాజ్ హౌస్, నాంపల్లి హాఫిజ్ మొహమ్మద్ సాబెర్ పాషా క్వాద్రీ సాహబ్,చ మహ్మద్‌అహ్మద్ పాషా మరియు ముఫ్తీ అబ్దుర్ రహీం ప్రిన్సిపాల్ జామియా తుల్ మోమినాత్ తదితరులు పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

- టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య




**బనగానపల్లెరూరల్, జూన్ 28, ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది బాధితులకు ఆర్థిక సహకారాన్ని అందజేయడంతో వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయంగా నిలుస్తున్నాయని టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. ఇంతేకాకుండా వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టంగుటూరి శీనయ్య సహకారంతో నియోజకవర్గంలోని పలువురు నిరుపేదలు అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని వారిని గుర్తించి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. అదే విధంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను, ఉపకార వేతనాలను కూడా వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తుంటారు. తాజాగా శుక్రవారం మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన తలారి బాలన్నకు పక్షవాతం రావడంతో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో తలారి లింగమ్మకు రూ.10వేలు నగదును బండి కుమారస్వామిరెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్ మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలు అనారోగ్యానికి గురై వారి ఆర్థిక పరిస్థితులు సరిగాలేక వైద్యం కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న సంకల్పంతోనే టంగుటూరి శీనయ్య సహకారంతో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు లబ్ధిపొందిన తలారి లింగమ్మ మాట్లాడుతూ టంగుటూరి శీనయ్య సేవలు తాము జీవితాంతం మరువలేమని తెలిపారు. అనంతరం యాగంటిపల్లెకు చెందిన బండి కుమారస్వామిరెడ్డి మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సహకారంతో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన సేవలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. అదే విధంగా గతంలో వసుధ ఫౌండేషన్ సౌజన్యంతో నిరుపేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వలన విద్యకు దూరం కాకూడదన్న సదుద్దేశ్యంతోనే పుస్తకాలతోపాటు తదితర సామాగ్రిని వసుధ ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అలాగే కరోనా కష్టకాలంలో ఇంటి పెద్దను కోల్పోయిన పేదవారికి నగదును కూడా అందజేయడం జరిగిందన్నారు. ఇలాంటి సమాజసేవ చేసే వసుధ ఫౌండేషన్ సంస్థకు అలాగే టంగుటూరి శీనయ్యకు ప్రత్యేక కృతజ్ఞలతోపాటు అభినందనలు తెలియజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మల్లారెడ్డి, కోడి నాగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా కనిపిస్తే కబ్జా

### :- రెండు ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు సిండికేట్..?

### :- మీకు నా పూచీ ఓ నాయకుడు

**ఆదోని, జూన్ 28, ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో ఆదోని నియోజకవర్గంలో కొందరు నాయకులు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ కబ్జా చేశారనే ఆరోపణ బహిరంగంగా వినిపిస్తుంది. అయితే ఖాళీ స్థలమే కాదండోయ్ పట్టణంలో స్మశాన వాటికలను కూడా వదలని దుస్థితి. పట్టణంలోని కొత్తబస్టాండ్ ఎదురుగా ఆర్టీసి డిపో పక్కన కొందరు పూర్వికులు వారి యొక్క అంత్యక్రియలు, దహన సంస్కారాలు చేసేందుకు స్మశానం కొరకు కొంత స్థలాన్ని స్మశాన వాటికగా ఏర్పరచుకున్నారు. అయితే రెండు ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు సిండికేట్‌గా ఏర్పడి ఆ స్థలాల్లో కిరాణ కొట్టు పలురకాల బంకులను ఏర్పాటు చేసి వాటికి అడ్వాన్సులు తీసుకుని బాడుగకు ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నట్లు సమాచారం. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థికి ఆదోని ప్రజలు పట్టం కట్టారు. దీంతో ఆ చోట ముఠా నాయకుల యొక్క వ్యవహారం నడవదని భయం పుట్టింది. మరోవైపు ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని ప్రజానీకం పట్టణ మార్పు కోసం పట్టం కట్టారని, ఆదోని పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అలాగే నియోజకవర్గంలో ఎక్కడ కూడా కబ్జా మరియు అసాంఘిక కార్యకలాపాలను సహించేది



లేదని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు అధికారులు తీసుకుంటారని అన్న సంగతి ఆదోని ప్రజానీకానికి పలు మీడియాల్లో తెలిపిన సంగతే. దీంతో ఆ స్మశాన వాటిక స్థలంలో కిరాణ కొట్టు ఏర్పాటు చేసుకుని బాడుగలు తీసుకుంటున్న వ్యక్తుల గుండెల్లో గుబులు పుట్టాయి. ఏం చేయాలనే భయంతో ఓ నాయకుడిని ఆశ్రయించినట్లు సమాచారం. ఆ ప్రధాన ఇరు పార్టీ నాయకులకు మీకు నేనున్నానని ఆ నాయకుడు హామీ ఇవ్వడంతో ఇక మాకేం ఇబ్బంది ఉండదని ఊపిరి పీల్చుకున్నారు. కనీసం శవాన్ని కూడా స్మశానంలోకి తీసుకెళ్లేందుకు దారి కూడా లేకుండ బంకులను అడ్డంగా ఏర్పాటు చేశారు. కనీసం శవాన్ని తీసుకెళ్లాలంటే ఊడా నానా ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ ఇలా కబ్జాలు చేసుకుంటూ పోతే చివరికి శవాలను పూడ్చుకునేందుకు కూడా స్థలాలు ఉండవని ఇలాంటి కబ్జా కోరల బారి నుంచి సంబంధిత అధికారులు ఆ స్థలాలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## హోంమంత్రి అనితను కలిసి తెలుగు యువత నాయకుడు మారుతి



**ఆదోని, జూన్ 28, ప్రభాతవార్త :** తెలుగు యువత నాయకులు మారుతినాయుడు హోంమంత్రి వంగలపూడి అనితను శుక్రవారం విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ ఆదోనిలో వైసిపి పాలనలో ఇబ్బందులు పడ్డ తెదేపా కార్యకర్తలకు భరోసా ఇవ్వాలన్నారు. ఏవైన అక్రమ కేసులు మరియు సమస్యలు ఉంటే తీరుస్తామని హోంమంత్రి అనిత హామీ ఇవ్వడం జరిగింది. ఈయన వెంట తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, వినయ్, వెంకట్రాం, జెపి వెంకటేష్ తదితరులు వున్నారు.

# ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతాం

**చాగలమర్రి, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తమ పోరాటం కొనసాగిస్తామని, ప్రజలకు సేవ చేసేందుకు ఏ పదవి అక్కర్లేదని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుభాషిణిరెడ్ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న సాక్షి విలేకరి ఖాజా రసూల్ సోదరుడు షఫి కుమార్తె వివాహానికి వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పడిందని పరిపాలన సౌలభ్యంతో సజావుగా సాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు అధికారం అక్కర్లేదని ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడు తాము అందుబాటులోనే ఉంటామని వారన్నారు. గతంలో తమ ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, రైతుభరోసా పంపిణీ చేశామన్నారు. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వాటి గురించి ఇంకా చర్చ జరగలేదన్నారు. ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారని కక్షలు, కార్పణ్యాలకు పోకుండా నిరంతరం ప్రజా సమస్యల పై వారు దృష్టిపెట్టాలని వారు సూచించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడు ఉంటుందని రాజకీయాలతో ప్రజలను ఇబ్బంది పెట్టరాదని సూచించారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్



బాబులాల్, అన్నపురెడ్డి జగదీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి పత్తి నారాయణ, చక్రంబీడీ ప్రొప్రైటర్, ప్రముఖ పారి శ్రామికవేత్త ముల్లా షబ్బీర్ అహమ్మద్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, తోడేళపల్లె సర్పంచ్ గోవిందయ్య, రామగురివిరెడ్డి, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, సర్పంచ్ బంగారు షరీఫ్, సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, మనోహర్‌రెడ్డి, శేషు రమేష్, సుబ్బరాయుడు, ఖాదర్ బాషా, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయమా ఇది ఎమ్మెల్యే ఆగ్రహం



**నందికొట్కూరు, జూన్ 28, ప్రభాతవార్త:** ఇది ప్రభుత్వ కార్యాలయమా లేక ప్రైవేట్ కార్యాలయమా దీనిని ఏమనుకోవాలని శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే జలవనురుల శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయానికి జలవనరుల శాఖ అని బోర్డు కూడలేదని ప్రజలు ఎలా గుర్తిస్తారని, అధికారులు కూడ లేరని, ఎన్నో ఏళ్ళుగా ఉన్న కార్యాలయానికి బోర్డు లేకపోవడడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తు వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించి అధికారులు ఎక్కడికి వెళ్ళారని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో మీటింగ్ వెళ్ళారని సిబ్బంది తెలిపారు.

## జిల్లాలో పాములపాడు కెజిబివి నం.1

### -మూడు నెలల్లో పాఠశాల భవన నిర్మాణాలు

### -జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి

**పాములపాడు, జూన్ 28, ప్రభాతవార్త:** ఉత్తమ ఫలితాల్లో పాములపాడు కస్తూరిభా గాంధీ విద్యాలయం జిల్లాలో ప్రథమస్థానంలో ఉందని జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రవరం, కృష్ణారావు పేట గ్రామాల్లో హైవే నిర్మాణాల్లో భాగంగా కూల్చివేసిన పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. అనంతరం పాములపాడు కేజీబీవి, ఆదర్శ పాఠశాల, వానాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. జాతీయ రహదారి నిర్మాణాల్లో కూల్చివేసిన పాఠశాల భవనాల నిర్మాణాలను మూడు నెలల్లో పాఠశాల భవన నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేజీబీవి పాఠశాల అవరణ పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్‌గార్డెన్ అభివృద్ధి చేయాలని సూచించారు. నాడు నేడు పనుల్లో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించి త్వరిగతిన పూర్తిచేయాలని చెప్పారు. ఇప్పటి వరకు 85 శాతం నాడు నేడు పనులు పూర్తి అయ్యాయని రెండవ విడత నాడు నేడు పనులకు బిల్లులు మంజూరు చేయాల్సి



ఉందన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కూల్చివేయబడిన కృష్ణారావు పాఠశాలకు రూ.13 లక్షలు, రుద్రవరం పాఠశాలకు రూ.64 లక్షల జేసి ఖాతాలో జమ అయ్యాయని పేర్కొన్నారు. రుద్రవరం గ్రామంలో పాఠశాల నిర్మాణాన్ని రెండస్థుల్లో చేపడతామని తెలిపారు. ఈయన వెంట ఎంఈఓ బాలాజీ నాయక్, కెజిబివి ఎస్ఓ రాజ్యలక్ష్మి, సిఆర్పీలు రామలింగనాయుడు తదితరులున్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన కాతా రమేష్‌రెడ్డి



**మిడుతూరు, జూన్28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని మోడల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, బ్యాగులను మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందుతుందని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు ప్రభుత్వం తరున అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ అందరి సహాయ సహకారాలతో ముందుకు సాగుతామన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందరూ కలిసికట్టుగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని కాతా రమేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, ప్రిన్సిపల్ సలీం, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, కాతా హరిసర్వోత్తమరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొండా నారాయణ, ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుంకులమ్మ ఆలయంలో చోరీ



**బండిఆత్మకూరు, జూన్ 28, ప్రభాతవార్త:** మండలంలోని బి కోడూరు గ్రామంలో సుంకులమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు బి కోడూరు గ్రామం మధ్యలో వున్నసుంకులమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి ఆలయంలో గుర్తుతెయని వ్యక్తులు చోరబడి అమ్మవారి వెండి తొడుగు కీరిటంతో పాటు వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారన్నారు. దీని విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ఉదయం ఆలయంలో చోరిన జరిగిన విషయం గ్రామస్థులకు తెలియగానే గ్రామస్థులు, పూజారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ మల్లిఖార్జున సిబ్బందితో గ్రామానికి వెళ్లి సుంకులమ్మ ఆలయాన్ని పరిశీలించారు. దుండగులు వెండివస్తువులు మాత్రమే ఎత్తుకెళ్లారని అమ్మవారి మెడలో ఉన్న హారాన్ని అలాగే వదలివెళ్లారని ఈచోరీ తెలిసినవారే చేసి ఉంటారనిగ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో కూడ ఈఆలయంలో చోరీజరిగినట్లు వారు తెలిపారు. ఈమేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు అవసరమే



**కర్నూలు విద్య, జూన్ 28, ప్రభాతవార్త :** రేపటి భారత పౌరులకు చదువుతో పాటు ఆటలు అవసరమే అని కానీ పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఆటలకు దూరంగా ఉంచడం ఎంటని కర్నూలు డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్వి కొత్తూరు సత్యనారాయణ గుప్తా ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత అవసరమో క్రీడలు కూడ అంతే అవసరమని కానీ పలు ప్రైవేట్ విద్యాసంస్థలకు అడుకునేందుకు అవకాశం కల్పించడం లేదని దీని ఫలితంగా బలహీనమైన విద్యార్థులను సమాజానికి అందించినవారు అవుతున్నారు. కర్నూలు జిల్లాలో పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యజమానులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని కర్నూలు జిల్లా విదా ్యశాఖ ధికారులు తనిఖీలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థుల ఫీజుల వివరాల పట్టికను ఎందుకు ఏర్పాటుచేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కర్నూలు జిల్లలో పలు గురుకుల పాఠశాలలకు ప్రహారీగోడ లేకపోవడం వల్ల విద్యార్థులు హాస్టల్ నుండి పారిపోయే అవకాశం ఉందని దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ టీచర్లు కూడ తమపిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రశ్నించాలని ఆయన కోరారు. తప్పుడు అనుమతులు తీసుకొని పాఠశాలలు నిర్వహించే యజమానులపై కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. తుతూమంత్రంగా తనిఖీలు చేయడం మానుకోవాలని ఆయన కోరారు. కర్నూలు జిల్లాలో పలు ప్రాంతాలకు ఆర్టీసి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

## ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం విద్యార్థులు తహతహ

**నంద్యాల విద్య, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు విడుదల అయ్యాయి. విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో చేరడానికి మార్కుల మెమోలు తప్పనిసరి కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. 10వ తరగతి పరీక్ష ఫలితాలు వచ్చికూడ వారం రోజులు అయిది. అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో 62 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరు ఇంటర్‌లో చేరడానికి అన్ని అన్నిసర్టిఫికెట్లతో పాటు మార్కుల మెమోలు కూడ కావాలి. షార్టు మెమోలను ఉపయోగించుకొని అధికారులు కళాశాలల్లో చేర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే సప్లమెంటరీ పరీక్షల్లో రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ ధరఖాస్తు చేసుకునేందుకు జూలై 1 వరకు అవకాశం కల్పించారు. ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు కూడ డిగ్రీలో చేరేందుకు మార్కుల మెమోలు కావాలి. వెంటనే పదవ తరగతి, ఇంటర్ అధికారులు షార్టు మార్కుల మెమోలను వెంటే అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మా తాండలో మా రాజ్యం

### - జూలై 1న నేషనల్ గోర్ బంజార సమ్మోలణ్ విజయవంతం చేయండి

### - ముఖ్య అతిథిగా పాల్గొననున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కర్నూలు విద్య, జూన్ 28, ప్రభాతవార్త:** మా తాండలో మా రాజ్యం మేం ఎంతమందిమో మాకు అంత వాటా అనే నినాదంతో 1997 జూలై 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు లంబాడి హక్కుల పోరాట సమితి (యల్‌హెచ్‌పిఎస్) అనే సంఘం ఏరా ్పటు చేయడం జరిగిందని ఈసంఘం ఏర్పడి నేటికి 27 సంవత ్సరాలుఅవుతుందని సంఘం అవిర్భావ దినోత ్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ బంజార జాతి సంఘాల ప్రతినిధులతో హైదరాబాద్‌లో జరిగే నేషనల్ గోర్ బంజారా సమ్మేళనం సమావేశం ఉంటుందని దీనికి సంబంధించి గిరిజన జాతి పెద్దలు ఎల్‌హెచ్‌పిఎస్ అండ్ ఎస్టీఎఫ్ జాతీయవ్యవస్థాపన అధ్యక్షులు డా. తేజావత్ బెల్లయ్య నాయక్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాష్ నాయకులు, వీరితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని దేశవ్యాప్తంగా ప్రతిఒక్క బంజార పెద్ద ఎత్తున హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో రాష్ట్రకార్యదర్శి ఎస్ నాగరాజు నాయక్, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంనాయక్, వెంకట్ నాయక్, జయరాం నాయక్, రామాంజనేయులు నాయక్, అమితాబాయ్, రాముడు నాయక్, ఉశేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ



**ఆదోని, జూన్ 28, ప్రభాతవార్త :** కలెక్టర్ చాంబర్‌లో నూతన జిల్లా కలెక్టర్‌గా భాద్యతలు చేపట్టిన రంజిత్ భాషాని శుక్రవారం ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ రంజిత్ భాషాకి పుష్పగుచ్చం అందచేసి అభినందనలు తెలిపారు.

## టిడ్కో గృహాలను సద్వినియోగం చేసుకోండి

### :- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని, జూన్ 28, ప్రభాతవార్త :** ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశ్యంతోనే గత తెలుగుదేశం ప్రభుత్వం టిడ్కో గృహాలను వేల కోట్లు ఖర్చు చేసి నిర్మించడం జరిగిందని ఈ గృహాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం టిడ్కో గృహాలను ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన ఇంచార్జ మల్లప్పలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ వసతులు సరిగా లేవని ప్రజలు వచ్చేందుకు మక్కువ చూపడం లేదని ఇక్కడ నివసించేందుకు ప్రజలు వస్తే వారికి అన్ని వసతులను నేను ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి వారానికి ఒకసారి ఇక్కడ సందర్శిస్తానని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోకపోతే గృహాలు పాడైపోతాయని అవి పాడైపోతే ప్రజాధనం వృధా అయినట్లేనని అందుకోసం ప్రజలు వారికి ఇచ్చిన గృహాలలో నివసించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు..ఎవరి వాట వారికటా?

### - ఉదయం 6గంటలకు, రాత్రి 9 తర్వాత



- విచ్చల విడిగా అక్రమ మద్యం?

**కోవెలకుంట్ల, జూన్ 28, ప్రభాతవార్త :** పట్టణంలో నిబందనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తుండటముతో అటు దాని వల్ల ఘర్షనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం మద్యం పాలసీ మార్చి ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేయిస్తుంది. అయితే నిబందనలు ప్రకారములు ఉదయం 11గంటలకు షాపు తెరిచి రాత్రి 9గంటలకు మూత వేయాలి. ఈ నిబందనలే కొందరికి వరాల మూటగా మారాయనే వాదనలు వినిపిస్తున్నారు. మద్యం దుఖాణం పక్కనే వాటరు ప్యాకెట్లు, ఇతర తినుబండారాలు ఏర్పాటు చేయడము కూడ జరిగింది. దీని కోసం ఎవరి వాటా వారికి ముట్టుతుంది మమ్ములను ఎవరు ఏమీ చెయ్యలేరు అనే రీతితో వాటర్ ప్యాకెట్లువిక్రయించే వారు కాలరు ఎగుర వేస్తున్నారనే ఆరోపనులు ఉన్నాయి. వాటరు ప్యాకెట్ల ముసుగులో అక్కడే ఉదయం 6గ ంటల నుండి అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అలాగే రాత్రి 9గంటలు దాటితే షాపులు మూత ఉంటాయి కాని ఇక్కడనే రాత్రి 11గ ంటల వరకు మద్యం అమ్మకాలు జరుగుత్నుట్లు వినికిడి. దీనితో షాపుల వద్ద ఘర్షలు చోటు చేసుకుంటున్నా, గత మూడు రోజుల క్రితము ఉదయం ఒక షాపు వద్ద మద్యం కోసం ఘర్షణ పడి తలలు పగులకొట్టుకున్నారు. ఇంత జరుగుతున్నా అ శాఖ మాత్రము పట్టించుకోలేదనే వాదనలు ఉన్నాయిఇదే మంటే ఎవరి వాటాలు వారికి అందుతున్నాయనే ఆరోపనులు వినిపిస్తున్నాయి. ప్రభుత ్వం మారింది. మీరు కూడా మారాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫ్రైడే డ్రైడేను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు - కలెక్టరు



**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్తప్రతినిధి**

శుక్రవారము నిర్వహించే ఫ్రైడే డ్రైడేను నిర్లక్ష్యం చేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. ప్రతి శుక్రవారము ఫ్రైడేను డ్రైడేగా నిర్ణయించారు. అందులో బాగంగా నీటి క్లోరినేషన్ చేసి సరఫరా చేయాలని అయన అదేశించారు. అందులో బాంగా శుక్రవారము సాయంత్రము న ంద్యాల పట్టణంలోని విశ్వనగరులో ట్యాంకులను ఇతర వాటిని పరిశీలించారు. ఈసందర్బముగా క్లోరినేషన్ చేసిన నీటిని చెక్ చేశారు. ఈసందర ్భమగూ అయన మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే సంబందిత సిబ్బందిపై కఠిన చ్యలు తప్పవన్నారు. అలాగే దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ప్రతి గ్రామంలో ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించచాలని కలెక్టరు సంబందిత అదికారులను అదేశించారు. డెంగ్యూ వ్యాదికి కారణమైన టైంగరకు దోమలు మంచినీటి నిల్వఉన్నటువంటి ప్రదేశాల్లో చేరి గుడ్డు పెట్టిన అనంతరము లార్వా మరియు పెద్ద దోమగా తయారై కుట్టడము జరుగుతున్నప నేపధ్యములో ప్రతి శుక్రవారము ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దోమల ద్వారా వచ్చే డెంగ్యూ చికెన్ గన్యా మలేరియా మొదడువాపు జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అశావర్కుర్లు, సచివాలయల అరోగ్య కార్యకర్తలు వైద్య అదికారులు మున్సుపల అదికారులనేఉ కలెక ్టరు అదేశించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టరు వెంకటరమణ, మున్సుపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డి మలేరియా అదికారి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బసవయ్య మమ్ము మన్నించుము...

### -అడవిని తలపిస్తున్న నంది పరిసరాలు

**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మహానంది పుణ్యక్షేత్రానికి ఎంతో మంది భక్తులు వచ్చి శివయ్యను దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గుర్తుకు వచ్చేది భక్తులకుపుణ్యక్షేత్ర పరిసరాల్లో ఉన్నటువంటి పెద్ద నంది వెంటనే భక్తాదులు నంది అవరణలోకి టిక్కెట్టును సైతం లెక్కచేయకుండా రూ.10లు వెచ్చించి లోపలికి వెళతారు. అయితే లోపలికి వెళ్లి చూడగానే అడవిని తలపించేటట్టుగా నంది చుట్టు ఉన్న పరిసరాలను చూసి భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడ ఏ పురుగు పుట్టా ఉందో తెలియదు, ప్రస్తుతం చిరుతపులి సంచరిస్తుందని పలుమార్లు చెప్పిన అధికారులు నిర్లక్ష్య వైఖరీ మాత్రం మారలేదు. ఈ నంది పరిసరాల్లో గతంలో టెండర్ల దా ్వరా లక్షల లక్షలకు పైగా ఆదాయం పొందియున్నారు. ప్రస్తుతం రూ.10లు భక్తుల వద్ద వసూలుచేసుకుంటూ కనీస వసతులు కూడ చూడడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నంది పరిసరాలను శుభ్రం చేసి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

